సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 22 అక్టోబర్ 2024




## సమన్వయంతో పని చేయాలి

డ్రోన్ షో ఏర్పాట్లలో లోపం లేకుండా చూసుకోవాలి : వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

### ప్రజల రక్షణ కోసం..

# నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు





- ఏపీ పోలీస్ అంటే ఒక బ్రాండ్... నక్సలిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని అణిచివేసిన చరిత్ర ఉంది
- పోలీసుల సంక్షేమానికి ఏడాదికి రూ. 20 కోట్లు చొప్పున ఇస్తాం
- మళ్లీ పోలీసు శాఖను బలోపేతం చేస్తాం.. నాలుగు నెలల్లో రూ.100 కోట్లు ఇచ్చాం.
- రూ.12 కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్న గత సీఎం.... ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ కోసం రూ. 10కోట్లు ఇవ్వలేదు
- సర్వేరాళ్లకు రూ.700 కోట్లు ఖర్చు చేసిన గత సీఎం... సీసీటీవీ కెమెరాల నిర్వహణకు కోసం రూ. 10 కోట్లు కూడా విడుదల చెయ్యలేదు
- గత ప్రభుత్వం పోలీసు శాఖలోనే రూ. 763 కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టింది
- రానున్న రోజుల్లో 6100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం...సాకేంతికంగా సౌకర్యాలు కల్పిస్తాం
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలీస్ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుం బాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. విధి నిర్వ హణలో ప్రాణాలు వదిలిన పోలీసుల త్యాగాలను స్మరిం చుకుంటూ ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సం స్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1959, అక్టోబర్ 21వ తేదీన భారత్-చైనా సరిహద్దు లధక్ లోయలో భారతదేశ పోలీస్ బృందంపై చైనా ఆకస్మిక దాడి చేసిందన్నారు. తక్కువ సిబ్బంది ఉన్నా.. ప్రాణాలు పోతాయని తెలిసినా లెక్కచేయకుండా తిరుగుబాటు చేశా రన్నారు. ఆ సంఘటనలో పదిమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారన్నారన్నారు. అలాంటి త్యాగవీరులను స్మరిం చుకోవాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వ హించుకుంటున్నామన్నారు. మన రాష్ట్రంలో చూస్తే విధి నిర్వహణలో సీనియర్ అధికారులు సైతం ప్రాణత్యాగం చేశారన్నారు. ఐపీఎస్

6లో

పోలీస్ అమరవీరుల

## త్యాగాలు మరువలేనివి

- పోలీస్ వ్యవస్థ లేని సమాజ పరిస్థితిని ఊహించలేం
- పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని సోమవారం స్థానిక పోలీస్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద మంత్రి జిల్లా ఎస్పీతో

2





చెత్త డంపింగ్ సమస్యకు

## శాశ్వత పరిష్కారం

2

(మొదటిపేజీ తరువాయి)



## పోలీస్ అమరవీరుల
# త్యాగాలు మరువలేనివి





(మొదటిపేజీ తరువాయి)

కలిసి పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ లేకపోతే నేటి సమాజంలో పరిస్థితిని ఊహించలేమని, విధి నిర్వహణలో అనేక కష్టనష్టాలకోర్చి 24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసు సోదరులకు అభినందనలు, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి



ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో మంచి పోలీసింగ్ జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది రాష్ట్ర పరువు దిగజార్చారని, పోలీసులు ధైర్యంగా తలెత్తుకొని నిలబడేలా చేయడం ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడుతూ విధి నిర్వ హణలో ప్రాణాలు అర్పించిన మహనీయులు పోలీసులు అని కొనియాడారు. దేశవ్యాప్తంగా 2023- 24 సంవత్సరంలో 216 మంది పోలీసులు. అమరవీరులయ్యారని, కృష్ణా జిల్లా వ్యాప్తంగా పదిమంది అమరులైనట్లు తెలిపారు. రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రూ.50వేల నగదును కృష్ణాజిల్లా పోలీస్ సంక్షేమ నిధికి విరాళంగా అందించారు. తొలుత మంత్రి, జిల్లా ఎస్పీ పోలీస్ గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం దివంగత పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ జిల్లా పోలీస్ గ్రౌండ్స్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు పోలీసులు నిర్వహించిన ర్యాలీకి మంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ టాకీస్ వద్ద మానవహారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీగా పదోన్నతి పొందిన ఎస్ వి డి ప్రసాద్, డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, ఆర్డీవో కే. స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



# చెత్త డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** గన్నవరంలో చిరకాలంగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శాశ్వత పరిష్కారం చూపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలోనే అధికారులను, సిబ్బంది ని సమన్వయం చేసుకుంటూ స్థానిక ప్రజలకు ఇబ్బందులను తొలగించారు. గత 10 ఏళ్లుగా చెత్త డంపింగ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. స్థానికులు చెత్త కారణంగా దుర్గంధం, దోమల తో తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారు. సోమవారం గన్నవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రూ.54 లక్షల జిపి నిధులతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం పట్ల గన్నవరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను డంపింగ్ చేయడం కాకుండా జిందాల్ ఫ్యాక్టరీకి తరలించి విద్యుత్ ఉత్పాదనకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో డంపింగ్ యార్డ్ సమస్యను తాను గత 7 సంవత్సరాలుగా చూస్తున్నాని అన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత తాను శాసనసభ్యులుగా వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్, డిపిఓ తో మీటింగు ఏర్పాటు చేస్తే డంపును క్లియర్ చేస్తామని చెప్పారని స్థానిక టీడీపీ నాయకులు చెత్త డంప్ చేసే ప్రదేశాలను పరిశీలించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో డంప్‌ను తీయవద్దని చెప్పానని వెల్లడించారు. కొద్దిగా ఆలస్యం అయ్యిందని బిబి గూడెం గ్రామ ప్రజలకు క్షమాపణ చెప్తున్నానని శాశ్వత పరిష్కారం కోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చెత్త వెహికల్ రావడం ఆలస్యం అవ్వడం వల్ల రోడ్లు వెంబడి చెత్త పేరుకు పోయిందని ఇంత చిన్న సమస్యను గత పాలకులు నిర్యక్ష్యం చేసారని మండిపడ్డారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంతోమంది ప్రముఖులు వస్తుంటారని ఎయిర్ పోర్ట్ వద్ద ఇలాంటి పరిస్థితులు ఉంటే అధికారులు ఇలా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఎయిర్ పోర్ట్ ఎదురుగా చెత్త, చెదారం ఉంటే ప్రయాణికులు ఏమనుకుంటారో అధికారులు కూడా పరిశీలన చేసుకోవాలన్నారు. గ్రీనరీ కూడా బాగాలేదని బ్యూటిఫికేషన్ అధికారులతో చర్చించి 45 వేల చదరపు మీటర్ల మేర గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నామని ఇందుకు సంబంధించిన పనులు కూడా ప్రారంభమయ్యాయని వెల్లడించారు. మల్లవల్లిలో పారిశ్రామికవేత్తలకు ఎకరం 16.50 లక్షలకే ఇవ్వటం తెలుగుదేశం పార్టీ సుపరిపాలనకు నిదర్శనమన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మల్లవల్లిలో భూములను ఎకరం రూ.89 లక్షలకు పెంచిందని గత ప్రభుత్వంలో మలవల్లి ఇండస్ట్రియల్ ఏరియా పరిస్థితి అతీ గతీ లేకుండా పోయిందని విమర్శించారు. అశోక్ లేలాండ్ ప్రతినిధులతో మాట్లాడి తిరిగి ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. రాబోయే రోజుల్లో మలవల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో 426 కంపెనీలు రావడం ఖాయమని చెప్పారు. గతంలో పారిశ్రామికవేత్తలు భూములు తీసుకొని కంపెనీలు ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరు నెలలో కంపెనీ ఏర్పాటు చేయాలనీ, 18 నుండి 24 నెలలో పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం భూములను వెనక్కి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. తాను శాసన సభ్యునిగా మూడు నెలలుగా చేసిన కృషికి ఫలితంగా వేల ఉద్యోగాలు ఈ ప్రాంత ప్రజలకు రావడం ఖాయమని స్పష్టం చేశారు. 426 కంపెనీ లు ప్రారంభమై, అశోక్ లైలెండ్ అసెంబుల్ యూనిట్ ఏర్పాటు చేస్తే వేల సంఖ్యలో ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. హోసూరు మాదిరిగా మల్లవల్లి పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలకు గన్నవరం నియోజకవర్గంలో భూములు ఇస్తామని స్పష్టం చేశారు. వెయిటింగ్ లిస్ట్ లో వున్నా పారిశ్రామికవేత్తలకు కూడా నియోజకవర్గంలో భూములు కేటాయిస్తామని చెప్పారు. ఎయిర్ పోర్ట్ ఎదురుగా 150 కోట్ల విలువైన భూములను గత ప్రభుత్వం కబ్జా చేయాలనీ చూస్తే తాను కాపాడానని చెప్పారు. ఆ ప్రాంతంలో హైటెక్ సిటీ తరహాలో మినీ హైటెక్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గన్నవరం ఎయిర్ పోర్ట్‌కు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రులు వచ్చిన వారికీ గెస్ట్ హౌస్ లేని పరిస్థితి అని కనీసం అధికారులతో సమావేశం కావాలన్నా ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ కూడా లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తో మాట్లాడి ఆర్అండ్ బి గెస్ట్ ఏర్పాటు చేయాలనీ కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. చెత్త సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేమి వున్నా గన్నవరం పంచాయితీ నుండి 25 లక్షలు, కేసరపల్లి పంచాయితీ నుండి 18 లక్షలు, బుద్ధవరం పంచాయితీ నుండి 11 లక్షల మేర నిధులు ఇచ్చారని పాలకవర్గానికి, అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. వెహికల్ ఫరఫెమెన్స్ చూసి ఇదే వెహికల్ ను నిడమానూరు నుండి రామవరప్పాడు వరకు మేజర్ పంచాయితీల సర్పంచ్ లు, అధికారులతో మాట్లాడి వినియోగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, రాష్ట్ర టి.ఎన్.టి.యూ.సి కార్యనిర్వాహక కార్యదర్శి బుస్సే నాగప్రసాద్, బాపులపాడు మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబూరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు కొండేటి వెంకటేశ్వరరావు, జూపల్లి సురేష్, కృష్ణా జిల్లా టీడీపీ యువత ఉపాధ్యక్షులు మండవ అన్వేష్, జిల్లా కార్యదర్శి గండేపూడి నితీష్, నియోజకవర్గ అధ్యక్షులు చీమలదండు రామకృష్ణ, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమా, గన్నవరం మండల అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి, తెలుగు రైతు కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొల్లా ఆనంద్, జాస్తి మురళీకృష్ణ, బుస్సే సరితాదేవి, కంభంపాటి లక్ష్మీ, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణ, అన్నే జ్యోతి, డిపిఓ అరుణ, ఎంపీడీవో స్వర్ణలత, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అధికారులందరూ సమన్వయంతో పనిచేసి డ్రోన్ షోలో వీఎంసీ ఏర్పాట్లలో లోపం లేకుండా చూసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం పున్నమిఘాట్ వద్ద బబూరి గ్రౌండ్స్‌లో జరగబోవు డ్రోన్ షో ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాత్కాలిక మరుగుదొడ్లను నిన్నంత ప్రదేశాలలో పెట్టడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎటువంటి అంతరాయం లేకుండా డ్రోన్ షోను విజయం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్ ) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంట్ ఇంజన్ యువర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఈఈ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన

### ఫిర్యాదు దారుల నుండి స్వయంగా సమస్యలు తెలుసుకున్న కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల యొక్క సమస్యలను స్వయంగా విని వాటికి పరిష్కారం చూపే విధంగా పోలీస్ శాఖ ముందడుగు వేయాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల విషయంలో అలసత్వం వహించకుండా సత్వర న్యాయం అందించేలా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు అన్నారు. ఈరోజు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో ఎస్పి వద్దకు ఫిర్యాదులు తీసుకొని రాగా వారందరి సమస్యలను విని చట్ట పరిధిలో న్యాయం అందిస్తామని వారికి భరోసా అందించారు ఎస్పీ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా విని సమస్య తీవ్రత ఆధారంగా, అధికారులను ఆదేశిస్తు, వారికి న్యాయం అందించేలా కృషి చేస్తున్నారు. ఈ రోజు మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 35 ఫిర్యాదులు రాగా, వారందరితో ఎస్పీ స్వయంగా మాట్లాడి, ఆ సమస్యను సంబంధిత పోలీసు అధికారులకు బదిలీ చేసి, పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు. ఈరోజు అందిన ఫిర్యాదులలో గుడ్లవల్లేరు నుండి కుమారి అనే మహిళ వచ్చి తనకు వివాహం జరిగి 10 సంవత్సరాలు అవుతుందని, తన వివాహ జీవితంలో ఇద్దరు ఆడపిల్లలు కలగగా ఆడపిల్లలు పుట్టారనే కారణంతో తన అత్తింటి వారు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని కోరింది. పమిడిముక్కల నుండి నాగయ్య అనే వృద్ధుడు వచ్చి తనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెగలదని, తన భార్య మరణించిన నాటినుండి పెద్ద కుమారుడు వద్ద ఉంటున్నానని. నాగయ్య పేర ఉన్న ఆస్తి కుమారుడికి రాస్తే తప్ప చూడనని కొన్ని రోజులుగా భోజనం పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదుచేశాడు మోపిదేవి నుండి వంశి అనే వ్యక్తి వచ్చి తన దగ్గర బంధువులకి కుటుంబ అవసరాల నిమిత్తం అని అడగగా 2 లక్షలు అప్పుగా ఇచ్చానని ఇప్పుడు నా అవసరం కోసం అడుగుతుంటే ఇవ్వకపోగా బెదిరింపులకు బాధపడుతున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు.

# యువ సంగం దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

### 25 వరకు యువ సంగం కి దరఖాస్తు చేసుకునే అవకాశం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం అయిన యువ సంగంలో పాల్గొనడానికి దరఖాస్తుల స్వీకరణ తేదీని పొడిగింపు చేస్తున్నట్టు విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువసంఘం యొక్క 5వ దశ అన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు 25 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి, ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్/ఎన్ వైకేఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైనవారు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలలో నమోదు చేసుకున్న వారితో సహా క్యాంపస్ వెలుపల అభ్యసించే యువత కూడా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. "దాదాపు 5-7 రోజుల పాటు జరిగే ఈ పరివర్తన ప్రయాణం ద్వారా విద్యార్థులు, యువ నిపుణులు దేశం గురించి, దాని ప్రజల గురించి, తమ గురించి కూడా తెలుసుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశం గా నిలుస్తుందన్నారు. పాల్గొనే అభ్యర్థులు, భారతదేశ వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి, సాంస్కృతిక-సామాజిక సారూప్యతలను, సవాళ్లను గుర్తించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వారి వృత్తిపరమైన/విద్యా రంగాల నైపుణ్యం ద్వారా అవకాశాలను పొందేందుకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువసంఘం అనుమతిస్తుందన్నారు. పలు ప్రాంతాలను గురించి తెలుసుకోవటం, అవగాహన మెరుగుపరుచుకోవడం ద్వారా భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలను మరింతగా పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. యువ సంగం పర్యటనల ద్వారా, దీనిలో పాల్గొనేవారు స్థానిక వారసత్వం, భౌగోళికం, అభివృద్ధి మైలురాళ్ళు, వారి జత రాష్ట్రాలు ఇటీవల సాధించిన విజయాలను లోతుగా తెలుసుకుంటారన్నారు. ఐదు విస్తృత ప్రాంతాలలో పలు రకాలుగా అవగాహన మెరుగుపరుచుకోవడానికి ప్రోత్సహించబడుతుందని, - పర్యాటకం, సాంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజీ తదితర అంశాలపై అనుభవపూర్వకమైన అభ్యాసం కి తోడ్పడుతుందని చెప్పారు.

# సమాజంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర చాలా ప్రాముఖ్యం

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** సమాజంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో గల విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సౌమ్య ని విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలోఅడ్డగోలు జీవోలతో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫస్ట్ తారీఖునే పెన్షన్ తో పాటు జీతాలు కూడా ఇచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగులను అధ్యాపకులుగా చూడాలని సరిద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ పై చేశారన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎలాంటి సమస్యలు ఉన్న, తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తారని సౌమ్య స్పష్టం చేశారు. తాను అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు విశ్రాంత ఉద్యోగులు చేసిన సహకారం మరువలేనిదని తెలిపారు. పెన్షనర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. నందిగామ నియోజకవర్గంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ ఇబ్బందులు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 2017లో తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనే విశ్రాంత ఉద్యోగులకు స్థలం కేటాయించి భవన నిర్మాణం అయ్యేలా తోడ్పడటం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా, మెమెంటో, పూల బొకేలతో విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి అర్జీలు సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, గుర్రం రామకృష్ణ, స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ గోపికృష్ణ, ఎస్ టి ఓ ఎం కృష్ణారావు, ఎంఈఓ బాలాజీ,రిటైర్డ్ ఉద్యోగ నేతలు సానే రామ్మోహన్రావు,ముండ్లపాటి పోతురాజు, తాడపనేని లక్ష్మణరావు, చలసాని నాగేశ్వరరావు,షేక్ జాన్వియా, సిహెచ్ స్వర్ణలత,పివి సర్వేశ్వరరావు, ఈఓపిఆర్‌డి శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్, మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ, బుడ్డి సూర్య ప్రకాష్,వేమా కిషోర్, పుల్లకూర బాబు, దాసరి రాము, బాణావత్ సైదులు,షేక్ మస్తాన్,శేషం కనక రత్నం,చింతల చంద్రకళ, నాగవరపు జ్యోతి,స్వామి వల్లేపు శ్రీనివాసరావు, రాజేష్,కోనేటి మాధవ పాల్గొన్నారు.









### బిగ్ దీపావళి విక్రయాలను ఆవిష్కరించిన షాప్సీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతూ, అధిక విలువ గల ఇ-కామర్స్ వేదికైన ఫ్లిప్కార్ట్ వారి షాప్సీ, ఈనెల 29 వరకూ సాగే బిగ్ దీపావళి సేలుతో తమ వినియోగదారులను మరోసారి ఆనందింప చేస్తోంది. గ్రాండ్ షాప్సీ మేళా, ది బిగ్ బిలియన్ డేస్ సేల్స్, ప్రస్తుతం జరుగుతున్న దీపావళి స్వాగత్ సేల్ ల విజయాల నేపథ్యంలో కొనసాగుతున్న ఈ పండుగ అమ్మకాలు అసాధారణమైన ఎంపికతో కూడిన డీల్స్‌ను అందిస్తాయని హామీ ఇచ్చింది. 20 లక్షలకు పైగా పండుగ నిత్యావసరాలతో, కొనుగోలుదారులు భారతదేశం యొక్క ప్రకాశవంతమైన, వైవిధ్యమైన సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేకమైన ఉత్పత్తులను కనుగొనవచ్చు. ఈ దీపావళి, పండుగ సీజన్ యొక్క స్ఫూర్తిని నిజంగా జరుపుకునే అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి షాప్సీ కట్టుబడి ఉంది.

### టీడీపీ నేత నజీర్‌కు పితృ వినియోగం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కన్వీనర్ ఎండి నజీర్ పితృవినియోగం జరిగింది. నజీర్ తండ్రి ఇస్మాయిల్ భౌతికయాన్ని సోమవారం బంటుమిల్లిలో పెడన నియోజవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సందర్శించి నివాళులు అర్పించారు. ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి ఓదార్చారు. ఆయనతోపాటు కోనపరెడ్డి వీరబాబు బొర్రా. కాశీ విశ్వేశ్వరరావు ఎస్సీ సెల్ నాయకుడు ఆకునూరి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యం

#### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** గ్రామాలను అభివృద్ధి బాటలో పయనింప చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, స్మశానం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ గ్రామానికి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో చేపట్టిన పనులు మార్చిలోగా పూర్తి చేయడంతో పాటు మార్చి తర్వాత మరిన్ని నిధులను సమకూర్చి అభివృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు లతోపాటు వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.




### మన ఆరోగ్యనికి దంత సంరక్షణ ప్రధానం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మన ఆరోగ్యానికి దంత సంరక్షణ కూడా ముఖ్యమని డాక్టర్ జోనలజోనలగడ్డ ఉష అన్నారు. స్థానిక గాంధీ నగర్ వాకర్స్ భవనంలో ఆదివారం ఉదయపు నడక మిత్రమండలి, మహిళా విభాగం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉషా డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ ఉష మాట్లాడుతూ ప్రతి రోజు రాత్రి నిద్రపోవుటకు ముందు దంతాలను శుభ్రపరుచుకోవాలని, రాత్రి స్వీట్లు తినడం తగ్గించాలని సూచించారు. నడక మిత్రమండలి సభ్యుడు టి ఆర్ కె ఏ గుప్తా తన భార్య తమ్మన సూర్య కుమారి జ్ఞాపకార్థం వినికిడి లోపం ఉన్న బాధితులకి హియరింగ్ ఎయిడ్ అందించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన 2025 గవర్నర్ ఎలెక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొట్ట మొదట మచిలీపట్నంలో వాకర్స్ క్లబ్ ప్రారంభించబడిందని, ఈ క్లబ్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి జల్లు మురళీనాథ్, కోశాధికారి వేదా నరసింహం, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు బండి వింధ్యారేఖ, మల్లికాంబ, పూర్వ డిప్యూటీ గవర్నర్ వై జగన్మోహన రావు, పెసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



గన్నవరం, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ : గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్ లైన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఈ రోజు ఉదయం 08:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపవరం గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

### వైన్ షాపును తొలగించండి



**కంచకచర్ల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రధాన రహదారి ప్రక్కన విద్యాసంస్థలు, జనవాసాలు మధ్య ఉన్న సాయి దుర్గా వైన్స్ షాపును తొలగించండి అంటూ స్థానికులు ఆందోళన చేశారు. సోమవారం ఎం.ఆర్.ఓ, ఎక్సైజ్, పోలీస్ అధికారులు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి వినతిపత్రం అందజేశారు విద్యాసంస్థల యాజమాన్యలు, పౌర సంఘాలు, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు జనవాస కూడలిలో మద్యం షాపులు పెట్టవద్దని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి. గోపినాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు వందల సంఖ్యలోఈ కూడలి లో వస్తుంటారని ఇటువంటి చోట మద్యం షాపులు ఏర్పాటు చేయడం మంచిదికాదన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రదేశంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్,కుర్ర పద్మ,కె.వి పారామెడికల్ ఇన్స్టిట్యూట్ కె.వి కృష్ణ,సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ రమేష్, హుస్సేన్, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పల్లె పండగ





**ఇక ప్రగతి పనులు చేపట్టడమే**
**చివరి రోజున ఊరూరా సందడి**
**పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయం**
**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, అక్టోబర్ 21, మేజర్ న్యూస్:** పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగలో భాగంగా మండలంలోని అడవి రావులపాడు రూ. 20 లక్షలు, లింగాలపాడు లో రూ. 25 లక్షలు, తక్కెళ్ళపాడు గ్రామంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఊరూరా వేడుకగా జరిగిన పల్లె పండగ వారోత్సవాలు ముగిశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పెద్దఎత్తున సిమెంటు రహదారులు, కాలువలు, నల్లకంకర రోడ్డు డ్రెయిన్ల నిర్మాణాలు, ఉద్యాన, వ్యవసాయ కుంటలు, గోకులాలు, ప్రహరీలు తదితర పనులకు భారీగా ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శంకుస్థాపనలు, భూమిపూజలు జోరుగా పండగ వాతావరణంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 'ఆంధ్ర రత్న' అవార్డును స్వీకరించిన డాక్టర్ నాగరాజు మాస్టర్



**జి.కొండూరు మేజర్ న్యూస్:** జి.కొండూరుకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కవి డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు సోమవారం సుప్రసిద్ధమైన ఆంధ్ర రత్న అవార్డును సోమవారం విజయవాడలో అందుకున్నారు. అఖిలభారత సాంస్కృతిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ సొసైటీ వారు 2024వ సంవత్సరం గాను సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సేవ ఉత్తమ విద్యా బోధనలో ఈఅవార్డును స్వీకరించారు ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ విజయకుమార్ గౌరవ మెజిస్ట్రేట్ శంకర్ ప్రముఖ కన్నడ తెలుగు సినీ నటి పంకజం కౌన్సిలర్ సునీత ప్రముఖ నాట్య కళాకారిణి వాణి ఈ అవార్డులు అందించారు గతంలో వీరు ఆచార్యదేవోభవ, గుర్రం జాషువా స్మారక అవార్డు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు, ఉగాదిపురస్కారాలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గురుబ్రహ్మ అవార్డు ఢిల్లీలో డాక్టరేట్, తదితర ప్రముఖులచే సత్కారాలు అవార్డులను పొందారు ఆంధ్ర రత్న అవార్డును పొందినందుకుగాను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజులలో మరికొన్ని సత్కారాలు అవార్డులు పొందాలని నాగరాజు మాస్టారును అభినందించారు. జి.కొండూరు మండలంలో పలువురు ప్రముఖులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు నాగరాజు మాస్టర్కి అభినందనలు తెలియజేశారు. గతంలో జి కొండూరు గ్రామాన్ని ఢిల్లీ వరకు తీసుకువెళ్లి నేడు ఆంధ్ర రత్న అవార్డును స్వీకరించినందుకుగాను పలువురు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ముంపు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు





**కోడూరు, మేజర్ న్యూస్ :** ముంపు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ తెలిపారు. సోమవారం నాగాయలంక మండలం భావదేవరపల్లి, వక్కపట్లవారిపాలెం, గుల్లలమోద గ్రామాల్లో ముంపు సమస్యను వెంకట్రామ్, ఇరిగేషన్ ఏఈ పొన్నూరు రవితేజ, ఆర్.సీ ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు పరిశీలించారు. భావదేవరపల్లిలో ముంపునకు కారణాలను పరిశీలించారు. వక్కపట్లవారిపాలెం డ్రైనేజీ, భావదేవరపల్లి మెయిన్ డ్రైనేజీల ముంపు మళ్ళించేందుకు సెంట్రల్ ఛానల్ నాలుగో నెంబర్ పంట కాలువ కింద మరొక యూటీ నిర్మించాలని రైతులు కోరారు. రత్నకోడులో కలిసే ఈ డ్రైనేజీ పూడిక తీయించాలని కోరారు. గ్రామంలోని గుండం డ్రైనేజీపై వంతెన నిర్మించాలని కోరారు. అనంతరం వక్కపట్లవారిపాలెంలో ముంపు సమస్య పరిశీలించారు. సమస్య పరిష్కారంపై అధికారులతో చర్చించారు. అనంతరం గుల్లలమోదలో డీ.ఆర్.డీ.ఏ ప్రహరీ పక్క నుంచి ప్రవహించే డ్రైనేజీ లాగక ముంపునకు గురైన పొలాలు పరిశీలించారు. ఇక్కడ సమస్య పరిష్కారం కోసం పంప్ హౌస్ నిర్మాణం ఆవశ్యకతను రైతులు వివరించారు. గతంలో సీఎస్ఆర్ నిధులతో ప్రతిపాదించిన పంప్ హౌస్ నిధులు రాలేదని రైతులు తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వెంకట్రామ్ తెలిపారు. పెద్ద ఏటిమొగలో కాలువల్లో జంగిల్ తొలగించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), నాగాయలంక ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నాని), జనసేన నాయకులు బండ్రెడ్డి మల్లి, బోనం పాపారావు, ఇరిగేషన్ ఏఈ పొన్నూరు రవికిరణ్, ఆర్.సీ ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు







(మొదటిపేజీ తరువాయి)

అధికారులు కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర వంటి వారు న్యాయం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం పనిచేసి, ప్రాణత్యాగం చేశారన్నారు. ఇలా అనేక మంది మరణించారన్నారు. వారందరి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానన్నారు. వారి స్ఫూర్తి ప్రతి పోలీస్‌లోనూ ఉందన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా నిలిచామన్నారు. వారి కుటుంబ సభ్యులు ఉన్నత సర్వీసుల్లో ఉంటూ నేడు రాష్ట్ర ప్రగతికోసం పనిచేసే పరిస్థితికి వచ్చారన్నారు.

**పోలీస్ శాఖ అత్యంత కీలకం**

అన్ని శాఖల కంటే పోలీస్ శాఖ అత్యంత కీలకమని.. సమాజ హితం కోసం చేసే కృషిలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రి, పగలూ అని లేకుండా కష్టపడేది పోలీసులు అని అన్నారు. సంఘ విద్రోహ శక్తులు అనేక రూపాల్లో సమాజానికి సవాళ్లు విసిరే సందర్భంలో వాటిని ఎదుర్కొంటూ ప్రజలను కాపాడటంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదన్నారు. 24x7 గా పాటు పనిచేస్తూ విధుల్లో ఉండే పరిస్థితన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ప్రజలను కాపాడటంలో విశేష కృషి చేసిన పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు సమయంలో పోలీసులు బాగా పనిచేశారన్నారు. శాంతి, భద్రతలను కాపాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శనం చేసుకునేలా కృషిచేశారన్నారు.

**శాంతి, భద్రతలకు తొలి ప్రాధాన్యం**

ఏపీ పోలీసులు సమైక్యాంధ్రప్రదేశ్‌లో గానీ, ఇప్పుడుగానీ దేశంలో ఓ ప్రత్యేక బ్రాండ్ ఉన్న పోలీసులుగా గుర్తింపు సాధించారన్నారు. నక్సలిజాన్ని, కమ్యూనల్ హింసను, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత ఏపీ పోలీసులకే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జీరో క్రైమ్ ఉండాల, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని, దానికోసం సమర్థవంతమైన, పటిష్టమైన వ్యవస్థకు శ్రీకారం చుట్టాలన్నారు. శాంతి, భద్రతలు అనేవి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్నారు. పోలీసు సంక్షేమం అనేది ఈ ప్రభుత్వ బాధ్యత, పోలీసు వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారుచేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు.

**పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తెచ్చాం:**

2014 తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని, అవసరం మేరకు వాహనాలు, పరికరాలు, సాంకేతిక సౌకర్యాలను అందుబాటులో ఉంచామన్నారు. ఏపీ పోలీస్ అంటే దేశంలోనే మోడల్ పోలీస్ గా ఉండాలనే ఉద్దేశంతో వివిధ చర్యలు తీసుకున్నామన్నారు. 2014-19లో రూ. 600 కోట్లు ఖర్చు చేశామన్నారు. కొత్తగా వాహనాలకు రూ. 150 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలీస్ స్టేషన్లు, నివాస క్వార్టర్స్‌లో మౌలిక సదుపాయాలు కోసం, మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్, టెక్ టవర్ నిర్మాణం కోసం రూ. 170 కోట్లు ఖర్చుచేశామన్నారు. పోలీసుకార్యాలయాల మరమ్మతులు, నిర్వహణ కోసం రూ. 60 కోట్లు ఖర్చు చేశామన్నారు. అధునాతన టెక్నాలజీ రావాలనే ఉద్దేశంతో రూ. 27 కోట్లు ఖర్చుచేసి, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేశామన్నారు. దేశంలోనే అత్యాధునిక ఎఫ్ఎస్-ఎల్ ల్యాబ్‌ను సమైక్యాంధ్రాలో ఆనాటి ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేశామన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్, డేటా సెంటర్ కోసం రూ. 25 కోట్లు, ఆయుధాలు, మొబిలిటీ, ఇతర నిర్మాణాల కోసం రాష్ట్ర వాటా కింద రూ. 80 కోట్లు, పోలీసు సంక్షేమం కోసం అయిదేళ్లలో రూ. 55 కోట్లు, ఈ-ఆఫీస్ కోసం రూ. 20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇలా 617 పనులకు రూ. 320 కోట్లు ఖర్చు చేసి ముందుకెళ్లుతున్నామన్నారు. పోలీసు శాఖను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడికక్కడ సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు గ్రేహౌండ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. విశాఖపట్నంలో దీనికోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. కేంద్రం రూ. 219 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడితే గత ప్రభుత్వం అది కూడా తీసుకోలేకపోయారన్నారు. కొత్తగా ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం, రీజనల్ ల్యాబ్స్ ఏర్పాటుచేయడానికి కేంద్రం రూ. 152 కోట్లు మంజూరుచేస్తే అదికూడా తీసుకోలేకపోయారన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు, ఆధునికీకరించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు ముందుకొస్తోందన్నారు. పోలీసులపై పెట్టే పెట్టుబడి.. రాష్ట్ర అభివృద్ధికి పెట్టే పెట్టుబడిగా భావించి రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు కృషిచేస్తున్నాయన్నారు.

**సాంకేతికతను ఎప్పడికప్పుడు అందిస్తున్నాం..**

నేను ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎప్పుడూ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు శాఖకు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందన్నారు. మనవద్ద అధునాతన ఎక్విప్‌మెంట్ లేకుంటే నేరస్థులతో పోరాడలేమని, పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టిపెడతామని, ఆధునిక పరికరాలు తెప్పిస్తామన్నారు.. రూ. 100 కోట్ల పైబడిన బిల్లులుంటే వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. దిశ చట్టం లేదుగానీ.. దిశ పేరుతో వాహనాలకు రూ. 16 కోట్ల బిల్లు పెండింగ్ పెడితే అవి కూడా చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాలు, నిర్మాణాలు, సైబర్ ల్యాబ్ కోసం గత ప్రభుత్వం రూ. 20 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. కేంద్రమిచ్చే నిధుల్లో రాష్ట్ర వాటా కింద 2021-22 వరకు ఇవ్వాల్సిన రూ. 61 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. ఎవరైనా తప్పుచేస్తే వెంటనే వారిని పట్టుకునే వ్యవస్థ మనదగ్గర ఉంటే ఎవరైనా భయపడే పరిస్థితి ఉంటుందన్నారు.

గత ప్రభుత్వం హయాంలో కక్షసాధింపు, రాజకీయ వేధింపుల కోసం పోలీసులను తయారుచేసే పరిస్థితికి వచ్చారన్నారు. అలాంటి పనులకు ప్రతిష్టాత్మక ఐపీఎస్ వ్యవస్థ్నను ఉపయోగించారన్నారు. పోలీసులంటే రాగద్వేషాలకు అతీతంగా పనిచేసే వ్యవస్థ, నేరస్థులు ఏ రూపంలో వచ్చినా పసిగట్టి సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యవస్థ అని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి రక్షణ కోసం రూ. 12 కోట్లతో కంచె వేసుకొనన్నారన్నారు. ఫింగర్ ప్రింటింగ్ ఐడెంటిఫికేషన్ వంటి వ్యవస్థ నిర్వహణ కోసం అయిదేళ్లలో రూ. 10 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. మరోవైపు సర్వే రాళ్లపైన రూ. 700 కోట్లు తగలేసిన వ్యక్తి సీసీటీవీ కెమెరాల కోసం రూ. 700 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. ఈ మొత్తం ఇచ్చుంటే ఈరోజు అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వకపోవడం చాలా బాధాకరన్నారు. నాకు కూడా పెను సవాళ్లు ఉన్నాయని, రూ. 10,50,000 కోట్లు గత ప్రభుత్వం వారసత్వంగా తీసుకున్న అప్పులన్నింటికీ వడ్డీ చెల్లించాలన్నారు. అప్పులు చెల్లించాల్సి ఉంది, ఇదే సమయంలో మీ సంక్షేమానికి పనిచేయాల్సిన అవసరముందన్నారు.

**రాజకీయాల ముసుగులో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు**

నేడు పోలీసు శాఖలో అనేక సవాళ్లు ఉన్నాయి, సైబర్ నేరాలూ పెరుగుతున్నాయన్నారు. నేరగాళ్ల కంటే మెరుగ్గా మనం టెక్నాలజీని అప్‌డేట్ చేసుకుంటే శాంతిభద్రతలను కాపాడగలమన్నారు. మనది పైచేయి అయినప్పుడే నేరగాళ్లను కట్టడిచేయగలుగుతామన్నారు. కొందరు రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ ముసుగు తీసి శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు అండగా ఉండే బాధ్యత ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నామన్నారు. 1995 నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నామన్నారు. బాడీ వార్న్ కెమెరాలు తీసుకొచ్చామన్నారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని పర్యవేక్షించే వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. డ్రోన్స్, సీసీటీవీ, సెల్‌ఫోన్లను సమర్థవంతంగా ఉపయోగించుకోగలిగితే, రియల్‌టైమ్ పరిస్థితిని మానిటరింగ్ చేయగలిగితే నేరస్తులు దగ్గరకొచ్చేందుకు భయపడతారన్నారు. మూడో నేత్రం మన పోలీసు వ్యవస్థ అన్నారు. ఇప్పుడు మూడో నేత్రానికి సహకరించే వ్యవస్థ టెక్నాలజీ అని తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి సెన్సిటివ్ ప్రాంతంలో సీసీటీవీ కెమెరా ఉంటుందన్నారు. నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమవుతుందన్నారు. అనలిటిక్స్, డేటాను మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా రౌడీయిజం చేయాలని చూస్తే అదే వారికి చివరిరోజు కావాలనేది నా ఆకాంక్ష, ఆ విధంగా మా పోలీసు వ్యవస్థను తయారుచేస్తామన్నారు. నేరగాళ్లకు శిక్షపడేలా చేస్తామన్నారు. కొందరు రాక్షసులు మాదిరి ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆడబిడ్డలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా, మోసగాళ్ల ట్రాప్‌లో పడొద్దని కోరుతున్నానన్నారు. ప్రతికేసునూ ఒక సవాలుగా తీసుకొని ఛేదిస్తామన్నారు. చట్టపరంగా శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. హిందూపురం, బద్వేల్, బాపట్ల ఘటనలకు సంబంధించి మూడు కేసులనూ ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు. తద్వారా తప్పుచేసిన వారికి శిక్ష పడుతుందన్నారు. నేరగాళ్లకు గుణపాఠం తప్పదన్నారు. పోలీసు శాఖను తక్కువగా అంచనా వేయొద్దు అని నేరగాళ్లను పకడ్బందీగా కట్టడి చేస్తామన్నారు.

గత ప్రభుత్వం రూ. 763 కోట్లు మేర పోలీసులకు సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్, టీఏ బిల్లులు.. ఇలా అన్నింటినీ పెండింగ్‌లో పెట్టారు. నేను హామీ ఇస్తున్నామన్నారు. అంచెలవారీగా అందరికంటే ముందుగా పోలీసు శాఖకు సహకరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాటన్నింటినీ క్లియర్ చేస్తామని తెలియజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో 6,100 మంది పోలీస్ కానిస్టేబుళ్లను నియమించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సంవత్సరం నుంచి పోలీసు సంక్షేమం కోసం కనీసం రూ. 20 కోట్లు ఇస్తామన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కోసం అమరావతిలో ఒక ప్రత్యేక ప్రాంతాన్ని ఏర్పాటుచేసుకుందామన్నారు. వచ్చే ఏడాది నుంచి అక్కడే దినోత్సవాన్ని జరుపుకుందామన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా తయారవుతుందన్నారు. మన రాష్ట్రాన్ని కూడా తీర్చిదిద్దే బాధ్యత మన పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. మరోసారి పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ముగించారు.

మిగతా 7లో...



# ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు



(ఆరవపేజీ తరువాయి)

హోమ్ శాఖ మంత్రి అనిత మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీని పోలీస్ సంస్మరణ దినంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సంస్మరణ దినాన్ని 'పోలీస్ ఫ్లాగ్ డే' గా అక్టోబర్ 21 వతేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించాలని భారత ప్రభుత్వం గతేడాది ఒక సముచిత నిర్ణయం తీసుకుని అమలు చేస్తోందన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడమే విధిగా, కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులైన పోలీసు వీరులందరికీ ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. అసాంఘిక శక్తులని ఎదిరించి వీరమరణం పొందిన కె.ఎస్.వ్యాస్ ఐపీఎస్, ఉమేష్ చంద్ర, ఐపీఎస్, పరదేశి నాయుడు, నక్సల్స్ తో పోరాటం చేస్తూ మరణించిన ఆర్.ఐ ప్రసాద్ బాబు వారిలో మచ్చుకకు కొందరు మాత్రమే అని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజయవాడ వరదల సమయంలో సాయం అందిస్తూనే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, దసరా శరన్నవరాత్రులు, విజయనగరం సిరిమానోత్సవం వంటి కార్యక్రమాల్లో గట్టి బందోబస్తు నిర్వహించి ఎక్కడా చిన్న ఇబ్బంది కలగకుండా చేయగలిగామన్నారు.. 1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో డీఎస్పీ కరణ్‌సింగ్ నేతృత్వంలో 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా, చైనా రక్షణ బలగాలు మన భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం వారిని ధీటుగా ఎదురొడ్డి పోరాడిందన్నారు. ఆ పోరాటంలో పది మంది భారతీయ జవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. ఆ త్యాగానికి గుర్తుగా ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల్లో పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ అన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు స్టేట్ టాస్క్ ఫోర్స్‌ని ప్రత్యేకంగా రూపొందించాం. సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ద్వారా యువత డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు.



రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ అక్టోబర్ 21 అత్యంత ప్రాముఖ్యత కలిగిన త్యాగాల దినం.. భారత పోలీసుల త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన రోజు అక్టోబర్ 21 అని అన్నారు.. 1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దు ప్రాంతంలో డీఎస్పీ కరణ్‌సింగ్ నేతృత్వంలో కొద్దిమంది సీఆర్పీఎఫ్ దళం సభ్యుల బృందం వీరోచితంగా నిరోధించే ప్రయత్నంలో అంతిమంగా తమ ప్రాణాలను సైతం బలిపెట్టారన్నారు.. చివరి రక్తపు బొట్టు వరకు శత్రువులను అడ్డుకుంటూ పోరాడారే తప్ప వారికి వెన్ను చూపి పారిపోలేదన్నారు... ధీరత్వం ప్రదర్శించి వీర స్వర్గాన్ని అలంకరించారన్నారు.. ఆనాటి నుంచి అక్టోబర్ 21 నాడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటూ ఆ మహనీయుల మహోన్నత త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి వీర మరణాలతో స్ఫూర్తిని, ప్రేరణలను పొందుతున్నామన్నారు పోలీసు ఉద్యోగం అంటే రోజులో కొన్ని గంటలే నిర్వహించటం కాదు.. జీవితాన్నే సమాజానికి అంకితం చేయడం అన్నారు.. అనుక్షణం వెంటాడే ఆపదను గమనిస్తూ అడుగడుగునా వెంటాడే ప్రమాదాలను గమనిస్తూ ఇలా మొత్తంగా సవాళ్లతోనే సహజీవనం చేసేదే ఈ పోలీసు ఉద్యోగం అని అన్నారు.. సమాజంలో శాంతి, భద్రతలు కాపాడటమే పోలీసు ప్రధమ కర్తవ్యం అని అన్నారు... పోలీసు ఉద్యోగ బాధ్యతలు కాపాడాలంటే ఎంతో తెగువ, ధృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు.. కుటుంబ సంక్షేమం కంటే సమాజ రక్షణ కే కట్టుబడి ఉండాలన్నారు.. సమాజ శాంతి, సుస్థిరతే మన విధి నిర్వహణకు ప్రతీకలు కావాలి అని అన్నారు.. సామాన్య ప్రజల సంతోషమే మన మానసిక వేదికలవ్వాలి.. పోలీసుల త్యాగాలు, వారి ఆశయాలు వృధా పోనీయకుండా ఆ బాధ్యతను ముందుకు తీసుకువెళ్లే గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలచి భరోసా అందిస్తున్నారన్నారు.

పోలీసు సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఐజీ ఇంటెలిజెన్స్ సీహెచ్. శ్రీకాంత్, పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబాలు, తదితరలు పాల్గొన్నారు..









## ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు



**కంచికచర్ల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేసే దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంట విక్రయించే రైతులకు కల్పించే ఆదనపు సౌకర్యంపై సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయధికారులు కంచికచర్ల వీరులపాడు మండలాల వీ ఏ ఏలకు అవగాహన కల్పించారు.పౌర సరఫరాల అసిస్టెంట్ మేనేజర్ జయ ప్రద మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ధాన్యం సేకరణ అవసరమైన గోనెసంచులు ఉచితంగా ఇస్తున్నారన్నారు. కళ్ళంలో ధాన్యం కేంద్రాలకు తరలించేందుకు అయ్యే కూలీలు రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ధాన్యం ధర క్వింటాల్ కు 75 కిలోలకు సాధారణ రకం అయితే రూ.2300.రూ.1725. ఏ గ్రేడు అ యితే రూ.2320. రూ చెల్లించనున్నారన్నారని క్వాలిటి ఎలా ఉండాలో ఎలా చెక్ చేయాలి అనేది వీ ఏ ఏ లకి అవగాహన కలిపించారు. ఈ కార్యక్ర మంలో కంచికచర్ల తహసీల్దార్ జాహ్నవి వీరులపాడు తహసీల్దార్ హుస్సేన్ పౌరసరఫరాల టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ జయప్రద పౌరసర ఫరాల డిప్యూటీ తహసీల్దార్ సుమతి అగ్రికల్చర్ ఏవో విజయకుమార్, అగ్రికల్చర్ సిబ్బంది పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ప్రపంచ విద్యార్థి వారోత్సవాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇప్పటివరకు ఐక్యరాజ్యసమితి ద్వారా గుర్తింపు పొందిన విద్యావేత్తలు గాని శాస్త్రవేత్తలు గాని భారతదేశానికి సంబంధించిన వారు ఏ ఒక్కరు లేరని అటువంటి ఖ్యాతి మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కు మాత్రమే దక్కిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అన్నారు . అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా యుఎన్ఓ ప్రకటించిన నేపథ్యంలో కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రపంచ విద్యార్థి వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ అబ్దుల్ కలాం విద్యా రంగానికి చేసిన సేవలు విద్యార్థులను ఎంపీవర్ చేయటంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. విద్యార్థి కేంద్రీయతంగా వివిధ కార్యక్రమాలను రూపొందించి వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వినీత జన్మదిన వేడుకలు



**నందిగామ, అక్టోబర్ 21, మేజర్ న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి కుమార్తె వినీత (అమ్ములు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులు, నర్వనేని మిత్ర బృందం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రసాదు, శ్రీరామ్మూర్తి, కొటారు నరసింహారావు, బండారు శీను తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని పెదపారుపూడి మండలం చినపారుపూడి గ్రామంలో ఇటీవల మృతి చెందిన నరదల నరేష్ కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు కుమార్ రాజా పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కుమార్ రాజా కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు రేపు బహిరంగ వేలం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయానికి సంబంధించి నా కొబ్బరికాయలు పూజ ద్రవ్యములు ఒకరించుటకు లైసెన్సు పొందుటకు నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు కొబ్బరికాయలు పూజా సామాగ్రి సంవత్సర కాలం పాటు విక్రయించుకునేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23 నుండి వచ్చే ఏడాది అక్టోబర్ 22 వరకు ఒక సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకునే లైసెన్స్ పొందేందుకు ఈ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేలం లో పాల్గొనేవారు రూ 25 వేల రూపాయల ధరవత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా చెప్పారు. అదేవిధంగా ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలు ఘటం బిందెలు విక్రయం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయం పని చేయు వేళలలో తెలుసుకొనవలసిందిగా ఈవో చెప్పారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పింగళివెంకయ్య పేరు పెట్టినందుకు కృతజ్ఞతలు

## ఎంపీ వల్లభనేని బాలశౌరి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బందరు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, జాతీయ పతాక రూపశిల్పి, బందరు ప్రాంత వాసి పింగళి వెంకయ్య పేరు పెట్టడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కృతజ్ఞతలు వ్యక్తం చేసారు. బందర్ మెడికల్ కళాశాల స్థాపన నుండి, సదరు కళాశాలకు నిధుల మంజూరు కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని పలుమార్లు కలిసి, కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అలాగే సదరు మెడికల్ కలశాలకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, బందర్ ప్రాంత నివాసి, మువ్వన్నెల జెండాను అప్పటి గాంధీజీ సూచనల మేరకు రూపొందించి జాతికి అందించిన మహానుభావుడు పింగళి వెంకయ్య పేరు పెట్టాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా పలు మార్లు కోరడం జరిగిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం, స్థానిక రాజకీయ నాయకుల వలన అది సాధ్య పడలేదని, ఇటీవల అక్టోబర్ 2 వ తేదిన గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి బందర్ విచ్చేసినప్పుడు సభలో వారి దృష్టికి కుడా ఈ విషయం పరిశీలించాలని సభాముఖం గా కోరడం జరిగిందని, వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి బందర్ ప్రభుత్వ మెడికల్ కలశాలకు పింగళి వెంకయ్య మెడికల్ కళాశాల గా మార్పు చేయడానికి సుముఖత వ్యక్తపరిచారని, తదనుగుణంగా ఈ రోజు జీవో నెంబర్ 132 ను వెలువరించడం, ప్రజా సమస్యలను నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ని తెలియచేస్తుందని పేర్కొన్నారు. అడిగిన వెంటనే బందర్ మెడికల్ కలశాలకు పింగళి వెంకయ్య పేరు పెట్టినందుకు ఎంపి బాలశౌరి మరోమారు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 21 సోమవారం నుండి అక్టోబర్ 26వ తేదీ వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులు జరగనున్నాయని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.విజయకుమారి.తెలియజేశారు. అంతేకాకుండా వచ్చే నెల నుండి టిసిఎస్ వంటి బహుళ జాతి సంస్థల నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు రానున్నాయన్న సమాచారంతో విద్యార్థులకు ఈ వారం రోజుల పాటు జావా, పైతాన్ వంటి వాటిలో కోడింగ్ తరగతులను వర్సిటీ తరపునుండి విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఆర్. శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. టాలెంట్ షైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఇంజనీరింగ్ లోని ఈసీఈ, సిఎస్ఈ విద్యార్థులతో పాటు ఎంసీఏ, ఎంటెక్ విద్యార్థులకు కూడా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన పైతాన్, జావా వంటి కోడింగ్ నైపుణ్యాలను నేడున్న పోటీ పరీక్షలకి సరిపోయేవిధంగా శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఈరోజు ప్రారంభమైన తరగతులలో భాగంగా ఆ సంస్థ సీఈవో వేణు మొదటి సెషన్ ప్రారంభించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల శిక్షణ యొక్క ప్రాముఖ్యతను,మెళకువలను వివరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో టెక్నికల్ విద్యార్థులకు శిక్షణ తరగతుల యొక్క ఆవశ్యకతను వివరించారు.

# నవంబరు 6 వ తేదీలోగా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోండి

## సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటరుగా పేర్లను వచ్చే నవంబరు 6 వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ పిలుపునిచ్చారు. కృష్ణా గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో ఓటర్లుగా పేరు నమోదు చేసుకొనుటకు మచిలీపట్నం ఆర్డిఓ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ప్రత్యేక కేంద్రాన్ని సందర్శించి ఓటర్లుగా పేర్లు ఎలా నమోదు చేసుకోవాలని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్వయంగా ఫాం నెంబర్ 18లో పూర్తి వివరాలు భర్తీ చేసి ఓటరుగా నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఇందుకోసం జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టభద్రులైన ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యం కోసం ప్రత్యేకంగా ఒక ఓటర్ల నమోదు కేంద్రాన్ని కలెక్టరేట్లో ఏర్పాటు చేశామన్నారు.. ఈ ఓటర్ నమోదు కార్యక్రమం వచ్చే నవంబర్ నెల 6 వ తేదీ వరకు నడుస్తుందన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవాలంటే దరఖాస్తు పత్రం ఫారం నెంబర్ 18 లో వివరాలు భర్తీ చేసి దానితో పాటు డిగ్రీ, డిప్లమో ధ్రువీకరణ పత్రం, ఆధార కార్డు,ఓటర్ గుర్తింపు కార్డు ఫోటో స్టాట్ ప్రతులపై స్వయంగా సంతకం చేసి గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరణ పిదప పాస్పోర్ట్ ఫోటోతో సహా ఓటరు నమోదు కేంద్రాలైన అన్ని తహసిల్దార్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోల కార్యాలయాల్లో అందజేయవచ్చున్నారు. జిల్లా అధికారులు వారి కార్యాలయంలోని పట్టభద్రులైన ఉద్యోగులందరికీ చేత ఓటర్లుగా నమోదు అలాగే అన్ని కళాశాలల్లో ఓటరు నమోదు పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ అవకాశం జిల్లాలోని పట్టభద్రులై మూడు సంవత్సరాలు దాటిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి. ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, ద్వామాపిడి శివప్రసాద్, డిఎస్ఓ పార్వతి, పౌర రసరఫరాల సంస్థ డిఎం సృజన, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జిల్లా ఉద్యాన అధికారి, జే జ్యోతి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, డీఈవో తహేరా సుల్తానా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సాయం చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని సుకర్లాబాద్ గాంధీ విద్యాలయంలోని విద్యార్థులు మంత్రి కొల్లు రవీంద్రకు రూ.25 వేల చెక్కును అందించారు. బాధితులకు అండగా నిలవడం కోసం చిన్న పిల్లలు కూడా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే ఆలోచన రావడం సంతోషకరం.ప్రజలకు ఏదైనా చేయాలనే ఆలోచన విద్యార్థి దశ నుండే మొదలవతుందనడానికి గాంధీ విద్యాలయం విద్యార్థుల చొరవే నిదర్శనం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## నిరుద్యోగ యువతకు బంగారు బాట వేస్తోంది కూటమి ప్రభుత్వం



**పామర్రు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమంలతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నట్లు పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. దీనిలో భాగంగా గుడివాడలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సారథ్యంలో ఈనెల 22వ తేదీన ఎక్సెంచర్ కంపెనీ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోందన్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటల నుండి స్థానిక ఏఎన్నార్ కళాశాల పిజి సెమినార్ హాల్లో జాబ్ మేళా జరుగుతుందన్నారు. బిబిఏ, బీకాం, ఎంకామ్ చదివిన నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునన్నారు. 2022, 2023, 2024 సంవత్సరాలలో డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు బెంగళూరులోని కంపెనీ ప్రాంగణంలో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు.పామర్రు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిది

### పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను అర్పించి అసువులుబాసిన పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని పెడన నియోజవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అమరవీరుల పోలీస్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి త్యాగాలను స్మరించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999